# సాక్షి
## కుమురం భీం

ఆదివారం । 22 । అక్టోబర్ । 2023




**మూడు నియోజకవర్గాలు.. ఆరుగురు మహిళలు**

ఉమ్మడి జిల్లాలో ఆరుగురు మహిళలే ప్రాతినిధ్యం వహించారు. ఇందులో కుమురంభీం జిల్లా నుంచి నలుగురున్నారు.

IIలో▸



**దుర్గమ్మా.. దీవించమ్మా..**

దేవీశరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. మండపాల వద్ద నిత్యం దుర్గామాతకు పూజలు నిర్వహిస్తుండగా భక్తులు అధికసంఖ్యలో హాజరవుతున్నారు.

IIIలో▸



గరిష్టం/కనిష్టం
33.0 /19.0

**వాతావరణం**

వాతావరణం పొడిగా ఉంటుంది. మధ్యాహ్నం ఉక్కపోత అనిపిస్తుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో చలిగా ఉంటుంది. రాత్రివేళ మంచు కురుస్తుంది.

## న్యూస్‌రీల్

### ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

**ఆసిఫాబాద్‌:** ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్‌ జిల్లా సంఘ్‌ చాలక్‌ డాక్టర్‌ గరిమెళ్ల బద్రినారాయణ పేర్కొన్నారు. వారం రోజులుగా జిల్లా కేంద్రంలోని శిశుమందిర్‌లో నిర్వహిస్తున్న ప్రాథమిక శిక్ష వర్గ సమారోహ్‌ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్‌ బద్రినారాయణ మాట్లాడారు. దేశం కోసం ప్రతి ఒక్కరూ రోజుకు గంట సమయాన్ని కేటాయించాలని, దేశాన్ని పరమోన్నత స్థితికి తీసుకెళ్లడానికి కృషి చేయాలని సూచించారు. సమారోహ్‌ కార్యక్రమంలో యువకులకు దేశభక్తి, వ్యక్తిత్వ వికాసంతో పాటు శారీరక ఆరోగ్యంపై ప్రశిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్‌ జిల్లా కార్యవాహ కొడిప్యాక కృష్ణభాస్కర్‌, ఖండ కార్యవాహ గుండేటి కోటేశ్వర్‌రావు, ప్రచారప్రముఖ్‌ కొలిప్యాక వేణుగోపాల్‌, బోగ మధూకర్‌, సహ కార్యవాహ నాగుల శ్రీనివాస్‌, సంపర్క ప్రముఖ్‌ కల్లూరి సంతోష్‌, సేవా ప్రముఖ్‌ ముక్క కృష్ణమూర్తి, జంజిరాల శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

### అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం



ప్రచారంలో పాల్గొన్న కోవ లక్ష్మి

**తిర్యాణి:** అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పని చేస్తోందని జెడ్పీ చైర్‌ పర్సన్‌, బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం మండలంలోని మొర్రిగూడ, లింగిగూడ, గోయగాం, బోరింగ్‌గూడ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌ రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్‌ విజయం సాధించడం ఖాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం, రైతుబంధు వర్తింపజేయడం బీఆర్‌ఎస్‌కే సాధ్యమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు ఆత్రం చంద్రశేఖర్‌, మార్కెట్‌ కమిటీ వైస్‌చైర్మన్‌ హన్మండ్ల జగదీశ్‌, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుణవంతరావు, మాజీ జెడ్పీటీసీ కమల, పీఏసీఎస్‌ చైర్మన్‌ శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

### ‘శాంతియుతంగా ఎన్నికలు నిర్వహిస్తాం’

**ఆసిఫాబాద్‌:** శాంతియుత వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎస్పీ సురేశ్‌కుమార్‌ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు రెండు కేంద్ర సాయుధ బలగాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌, నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలు పూర్తి సహకారం అందించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర సామగ్రి జిల్లాలోకి ప్రవేశించకుండా చెక్‌పోస్టు ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అడ్డుకోవాలని, బెల్ట్‌షాపులు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడంలో భాగంగా పోలీస్‌స్టేషన్ల వారీగా కఠినత్వాన్ని అంచనా వేసినట్లు తెలిపారు. పోలీస్‌ అధికారి నుంచి కానిస్టేబుల్‌ వరకు ప్రతి ఒక్కరికీ ఆయా ఏరియాలో పోలింగ్‌ లొకేషన్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎస్‌హెచ్‌వోలు తమ ఏరియాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అల్లర్లు సృష్టించే వారిని, పాత నేరస్తులను ముందుగా గుర్తించి బైండోవర్‌ చేయాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహన తనిఖీ సమయంలో ఇతరులతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని సూచించారు.

### ‘రాష్ట్రంలో బహుజన రాజ్యమే లక్ష్యం’



మోతీరాంను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

**కౌటాల:** రాష్ట్రంలో బహుజన రాజ్య స్థాపనే బీఎస్పీ అంతిమ లక్ష్యమని పార్టీ సిర్పూర్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గం మోతీరాం అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌ సిర్పూర్‌ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మోతీరాంను నియమించగా శనివారం పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. బీఎస్పీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమన్నారు. సిర్పూర్‌లో నీలి జెండా ఎగురవేస్తామని తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు దుర్గం వెంకటేశ్‌, నాయకులు నవీన్‌, పాషా, ఆనంద్‌, గోవింద్‌రావు, బండురావు, రాంప్రసాద్‌ పాల్గొన్నారు.

# సిర్పూర్‌ బరిలో హరీశ్‌బాబు

- బీజేపీ అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్‌
- నేడు అధికారికంగా అభ్యర్థుల ఖరారు
- కదనోత్సాహంలో కాషాయ నేతలు
- రెండో జాబితాలో ఆసిఫాబాద్‌ అసెంబ్లీ
- జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం




**సాక్షి, ఆసిఫాబాద్‌:** శాసనసభ ఎన్నికల్లో జిల్లా నుంచి పోటీచేసే బీజేపీ గెలుపు గుర్రాలెవరు? అన్న ప్రశ్నకు తెరపడింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాకు ఆ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ శుక్రవారం ఆమోదం తెలిపింది. గెలుపు గుర్రాలను ఎంపిక చేస్తూ రాష్ట్ర నాయకత్వం సిద్ధం చేసిన జాబితాను ఆ పార్టీ అధిష్టానం నేడు ప్రకటించనున్నట్లు సమాచారం. తొలి జాబితాలో సిర్పూర్‌ అభ్యర్థిగా డాక్టర్‌ పాల్వాయి హరీశ్‌బాబు పేరు ఖరారు చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర బీజేపీ చీఫ్‌ కిషన్‌రెడ్డి పాల్వాయికి ఫోన్‌ చేసి సమాచారం అందించారని తెలుస్తోంది. కాగా, ఆసిఫాబాద్‌ నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని మాత్రం రెండో జాబితాలోనే ప్రకటిస్తారని అధిష్టానం చెబుతోంది. సిర్పూర్‌ టికెట్‌ ఖరారు కావడంతో నియోజకవర్గ కార్యకర్తలు, శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామంటున్నారు.

అధికార బీఆర్‌ఎస్‌ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి ‘బీ’ఫాంలు కూడా అందజేసింది. ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారంలోనూ అందరి కంటే ముందుండటం విశేషం. జిల్లాలో సిర్పూర్‌, ఆసిఫాబాద్‌ నియోజకవర్గాలుండగా బీజేపీ గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనే యోచనలో ఆచితూచి అడుగులు వేసిన అధిష్టానం సిర్పూర్‌ టికెట్‌ను పాల్వాయి హరీశ్‌బాబుకు కేటాయించినట్లు తెలుస్తోంది. సిర్పూర్‌ నియోజకవర్గంలో హరీశ్‌బాబుకు గట్టి పట్టుంది. హరీశ్‌బాబు తండ్రి పాల్వాయి పురుషోత్తంరావు 1989, 1994లో వరుసగా రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అతడి తల్లి రాజ్యలక్ష్మి కూడా 1999లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందడం విశేషం. ఆసిఫాబాద్‌ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజ్మీరా ఆత్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్‌కుమార్‌ టికెట్‌ ఆశిస్తున్నారు.

### నంబర్‌ 1.. సిర్పూర్‌ ప్రత్యేకం

2008 నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సిర్పూర్‌ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఏర్పడింది. రాష్ట్రంలోనే ఈ నియోజకవర్గానికి మొదటి నంబర్‌ (001) శాసనసభ నియోజకవర్గంగా స్థానం లభించింది. అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం శాసనసభ నియోజకవర్గం తొలి నంబర్‌లో ఉండగా.. 2008 తర్వాత ఆ స్థానం సిర్పూర్‌కు దక్కింది. ఈ నియోజకవర్గంలో 1962–1999 వరకు వరుసగా ఒక్కో అభ్యర్థి రెండేసి సార్లు గెలుస్తూ వచ్చారు. 1962 నుంచి 1978 వరకు వరుసగా నాలుగుసార్లు కాంగ్రెస్‌ అభ్యర్థులు విజయం సాధించగా.. 1983, 1985, 1999లలో టీడీపీ గెలుపొందింది. 2004 ఎన్నికల్లో విజయం కాంగ్రెస్‌కు వరించింది. అప్పుడు కాంగ్రెస్‌ అభ్యర్థిగా కోనేరు కోనప్ప ఎన్నికల బరిలో ఉన్నారు. 2009, 2010(ఉప ఎన్నిక)లో టీఆర్‌ఎస్‌ గెలిచింది. 2014లో బీఎస్పీ తరఫున కోనేరు కోనప్ప గెలుపొందగా.. 2018 ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌ అభ్యర్థిగా బరిలో నిలిచిన కోనప్ప విజయం సాధించారు.

**సిర్పూర్‌లో పోటాపోటీ..**

ప్రస్తుతం అధికార పార్టీ తరఫున మరోసారి కోనప్ప బరిలో నిలవనుండగా.. అతడిని ఢీకొట్టేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధమవుతున్నాయి. బీజేపీ తన బలమైన అభ్యర్థిగా పాల్వాయి హరీశ్‌బాబును బరిలో నిలిపింది. బీఎస్పీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌కుమార్‌ బరిలో నిలుస్తున్నారు. ఇక కాంగ్రెస్‌ అభ్యర్థి ఎవరన్నది తేలాల్సి ఉంది. 2018 ఎన్నికల్లో కోనేరు కోనప్పపై కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన డాక్టర్‌ పాల్వాయి హరీశ్‌బాబు 59,052 ఓట్లు సాధించారు. ఆ ఎన్నికల్లో కోనప్పకు 83,088 ఓట్లు పోలయ్యాయి. అనంతరం పాల్వాయి బీజేపీలో చేరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ కూడా హరీశ్‌బాబును బరిలో నిలిపేందుకు మొగ్గు చూపింది. కాంగ్రెస్‌ నుంచి బీజేపీకి వచ్చాక హరీశ్‌బాబు వెంటే కాంగ్రెస్‌ క్యాడర్‌ రావడం.. ప్రజల్లో కూడా అతడిపై సానుభూతి ఉండటం కలిసొచ్చే అంశంగా పార్టీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### రెండో జాబితాలో ఆసిఫాబాద్‌

ఆసిఫాబాద్‌ బీజేపీ అభ్యర్థి ఎవరన్న విషయం తెలాలంటే మరికొన్ని రోజులు వేచిచూడక తప్పదు. తొలి జాబితాలో జిల్లా నుంచి సిర్పూర్‌ టికెట్‌ మాత్రమే ఖరారు చేయడంతో ఆసిఫాబాద్‌ నియోజకవర్గ అసెంబ్లీ టికెట్‌ను ఆశిస్తున్న ఆశావహులకు నిరాశ తప్పలేదు. ఎస్టీ రిజర్వ్‌డ్‌ నియోజకవర్గమైన ఆసిఫాబాద్‌లో 1957 నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో ఏడుసార్లు కాంగ్రెస్‌, మూడుసార్లు సీపీఐ, రెండుసార్లు టీడీపీ, ఇందిరా కాంగ్రెస్‌, టీఆర్‌ఎస్‌ (ప్రస్తుతం బీఆర్‌ఎస్‌) ఒక్కోసారి గెలుపొందాయి. బీజేపీ బరిలో ఉన్నా నాలుగంకెల ఓట్లు దాటకపోవడం గమనార్హం. ప్రస్తుతం బీజేపీ తరఫున ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజ్మీరా ఆత్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్‌కుమార్‌ టికెట్‌ ఆశిస్తుండగా.. వీరిలో ఆత్మారావు 2018 ఎన్నికల్లో బీజేపీ తరఫున బరిలో నిలిచి 6,711 ఓట్లు సాధించగా.. తెలంగాణ జన సమితి తరఫున పోటీ చేసిన కోట్నాక విజయ్‌కుమార్‌ 6,183 ఓట్లు సాధించడం గమనార్హం. ప్రస్తుతం వీరిలో ఒకరికి టికెట్‌ దక్కే అవకాశం ఉంది.

### బయోడేటా

**పేరు:** పాల్వాయి హరీశ్‌బాబు
**వృత్తి:** డాక్టర్‌.. పీడియాట్రిక్‌ ఆర్థోపెడిక్‌ సర్జన్‌
**తల్లిదండ్రులు:** పాల్వాయి పురుషోత్తంరావు, రాజ్యలక్ష్మి
**విద్యాభ్యాసం:** ఎంబీబీఎస్‌.. ఉస్మానియా మెడికల్‌ కళాశాల (2004), ఎంఎస్‌.(ఆర్థోపెడిక్స్‌) శ్రీరామచంద్ర యూనివర్సిటీ, చెన్నై (2010), 2011లో నేషనల్‌ బోర్డ్‌ ఆఫ్‌ ఎగ్జామినేషన్స్‌ నుంచి డీఎన్‌బీ పట్టా పొందారు.
**రాజకీయ నేపథ్యం:** కుటుంబం నుంచి వచ్చిన పాల్వాయి హరీశ్‌బాబు 2017 నవంబర్‌లో రాజకీయ అరంగ్రేటం చేశారు. బెజ్జూరు మండలం రెబ్బన గ్రామంలో.. 10 అంశాలతో రాజకీయ ఎజెండా రూపొందించి ప్రజల్లోకి వచ్చారు. ఏడాది పాటు రాజకీయ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. 2018లో కాంగ్రెస్‌ నుంచి సిర్పూర్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తర్వాత కాంగ్రెస్‌ను వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడుభూములకు పట్టాలివ్వాలని డిమాండ్‌ చేస్తూ ఆయన ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. పత్తి, వరి పంటలకు గిట్టుబాటు ధరల కోసం పోరాటం చేశారు. నియోజకవర్గంలో రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయడమే కాకుండా మండు వేసవిలో 2018లో నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలకు పాదయాత్ర చేపట్టారు.

## పకడ్బందీగా అసెంబ్లీ ఎన్నికలు

- కలెక్టర్‌ హేమంత్‌ బోర్కడే
- పార్టీ ప్రతినిధులతో సమావేశం



గోదాంలో వీవీ ప్యాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్‌

**ఆసిఫాబాద్‌:** అసెంబ్లీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కలెక్టర్‌ హేమంత్‌ బోర్కడే పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్లు దీపక్‌ తివారి, దాసరి వేణుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం సందర్శించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్ల ర్యాండమైజేషన్‌ ప్రక్రియ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆసిఫాబాద్‌, సిర్పూర్‌ నియోజకవర్గాల్లో 597 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసిఫాబాద్‌ నియోజకవర్గానికి 380 బ్యాలెట్‌ యూనిట్లు, 380 కంట్రోల్‌ యూనిట్లు, 425 వీవీ ప్యాట్లు, సిర్పూర్‌ నియోజకవర్గానికి 366 బ్యాలెట్‌ యూనిట్లు, 366 కంట్రోల్‌ యూనిట్లు, 410 వీవీ ప్యాట్లు కేటాయించామని పేర్కొన్నారు. స్ట్రాంగ్‌ రూమ్‌ల వద్ద 24 గంటలు పోలీస్‌ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ అంశం సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్డీవో సురేశ్‌, ఎన్నికల విభాగం అధికారులు, పార్టీల ప్రతినిధులున్నారు.

## ‘ఎన్నికలు సజావుగా నిర్వహించాలి’



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌, ఎస్పీ

**ఆసిఫాబాద్‌:** అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ సూచించారు. శనివారం హైదరాబాద్‌ నుంచి కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ నిర్వహించి మాట్లాడారు. జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్‌ అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని పేర్కొన్నారు. తనిఖీ ప్రక్రియను వీడియో చిత్రీకరించాలని, సీసీ కెమెరాల ద్వారా రికార్డు చేయాలని తెలిపారు. మీడియా సర్టిఫికేషన్‌ అండ్‌ మానిటరింగ్‌ కమిటీ నిర్వహించే బాధ్యతలు పకడ్బందీగా చేపట్టాలని, అన్ని పార్టీల ప్రతినిధులను సమావేశపరిచి ఎన్నికల ఖర్చుల వివరాలు సేకరించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు కేటాయించిన ప్రత్యేక బృందాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వివాహ వేడుకలు, ఆస్పత్రులకు వెళ్లే సమయంలో ప్రజలంతా తమ వద్ద ఉన్న నగదు, బంగారానికి సంబంధించిన పూర్తి ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు. కలెక్టర్‌ హేమంత్‌ బోర్కడే మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని చెప్పారు. జిల్లాలోని ఆసిఫాబాద్‌, సిర్పూర్‌ నియోజకవర్గాల్లో 597 పోలింగ్‌ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్‌ యూనిట్లు, వీవీ ప్యాట్లు ఆయా నియోజకవర్గాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో వివిధ బృందాలను నియమించి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ సురేశ్‌కుమార్‌, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వైఎస్సార్‌టీపీ పల్లె నిద్ర

**ఆసిఫాబాద్‌అర్బన్‌:** వైఎస్సార్‌టీపీ గెలుపే లక్ష్యంగా ఆదివారం నుంచి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు భూక్యా గోవింద్‌నాయక్‌ ఓ ప్రకటనలో తెలిపారు. గడపగడపకూ వెళ్తూ కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్‌ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నోటిఫికేషన్లపై తొలి సంతకం చేస్తామని పార్టీ అధినేత్రి వైఎస్‌ షర్మిల ప్రకటించారని పేర్కొన్నారు. ఇంటికో ఉద్యోగం, ప్రజలందరికీ ఉచితవిద్య, వైద్యం, పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ అమలు, ఇల్లు లేని పేదలకు సొంతిల్లు, ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేసి, 108, 104 సర్వీసుల పునరుద్ధరణ, పంటలకు గిట్టుబాటు ధర, కౌలు రైతులు, రైతు కూలీల సంక్షేమానికి కృషి, పేద ప్రజల సంక్షేమానికి అమలు చేసే అనేక పథకాలు గడపగడపకూ వైఎస్సార్‌టీపీ కార్యక్రమంలో ప్రజలకు వివరించనున్నట్లు పేర్కొన్నారు. పేదలు రాజన్న రాజ్యం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పల్లె నిద్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ‘సొసైటీ డబ్బులు చెల్లించాలి’



మాట్లాడుతున్న ఎస్పీఎం రిటైర్డ్‌ ఉద్యోగులు

**ఆసిఫాబాద్‌అర్బన్‌:** గతంలో సిర్పూర్‌ పేపర్‌ మిల్లులో విధులు నిర్వహించి రిటైర్డయిన, మరణించిన వారి కుటుంబాలకు యాజమాన్యం వెంటనే రావాల్సిన డబ్బులు చెల్లించాలని ఎస్పీఎం సంక్షేమం, సంప్రదింపుల కమిటీ ప్రతినిధులు వెంకటేశ్‌, జాన్‌ ప్రకాశ్‌ డిమాండ్‌ చేశారు. ఉద్యోగులు, కార్మికులకు రావాల్సిన బకాయిలను మిల్లులోని సొసైటీ విభాగం చెల్లించడం లేదని ఆరోపించారు. తమకు రావాల్సిన డబ్బులు త్వరగా చెలించాలని శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌, జిల్లా సహకార సంఘం కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా 2014లో యాజమాన్యం షెడ్‌డౌన్‌ పేరుతో కంపెనీని మూసివేశారని, తిరిగి ఆగస్టు 2018లో పునఃప్రారంభించారని తెలిపారు. కంపెనీలో తిరిగి స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మంత్రి కేటీఆర్‌ హామీ ఇవ్వగా కనీసం 350 మందిని తిరిగి విధుల్లోకి తీసుకోలేదని పేర్కొన్నారు. పాత యాజమాన్యం చొరవతో ఎస్పీఎం ఎంప్లాయీస్‌ కోఆపరేటివ్‌ క్రెడిట్‌ సొసైటీని ప్రారంభించారని తెలిపారు. సొసైటీలో జమ చేసుకున్న డబ్బులు వివిధ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్‌ డిపాజిట్‌ రూపంలో జమ చేసినట్లు పేర్కొన్నారు. తదనంతరం వచ్చిన నూతన యాజమాన్యం డబ్బులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. రిటైర్డ్‌ ఉద్యోగుల నుంచి రికవరీ చేస్తోందని, కానీ.. సొసైటీ నుంచి ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించక కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సొసైటీపై విచారణ జరిపించి తమకు రావాల్సిన బకాయి సొమ్ము త్వరగా ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. వేణు, నరహరి, స్వామి, సునీల్‌సింగ్‌, రాంచందర్‌, శంకరయ్య, రవి తదితరులున్నారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు



**ఆసిఫాబాద్‌:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌ కార్యాలయ ఆవరణలో మహిళా సాధికారత సంఘాల ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌ హేమంత్‌ బోర్కడే తన కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు. మహిళల సాధికారత సాధ్యం కావాలంటే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఇప్పటికే మహిళలు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని తెలిపారు. జిల్లా సంక్షేమాధికారి సావిత్రి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అమరుల సేవలు చిరస్మరణీయం

- కలెక్టర్‌ బోర్కడే, ఎస్పీ సురేశ్‌కుమార్‌
- ఘనంగా పోలీస్‌ అమరవీరుల దినం



అమరుల కుటుంబ సభ్యురాలిని సత్కరిస్తున్న కలెక్టర్‌ హేమంత్‌ బోర్కడే, ఎస్పీ సురేశ్‌కుమార్‌

**ఆసిఫాబాద్‌అర్బన్‌:** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు చిరస్మరణీయమని కలెక్టర్‌ బోర్కడె హేమంత్‌, ఎస్పీ సురేశ్‌కుమార్‌ పేర్కొన్నారు. పోలీస్‌ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌ హెడ్‌ క్వార్టర్‌లో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్‌ హాజరై అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని సిర్పూర్‌ కాగజ్‌నగర్‌, ఆసిఫాబాద్‌ ప్రాంతంలో 1995 నుంచి 14మంది పోలీసులు తమ ప్రాణాలను సమాజం కోసం త్యాగం చేశారని తెలిపారు. వారిని స్మరించుకుని, సేవలు గుర్తుంచుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఎస్పీ సురేశ్‌కుమార్‌ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకుని ఫ్రెండ్లీ పోలీస్‌ వ్యవస్థను కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజలు సమస్యలు చెప్పుకొనేందుకు పోలీస్‌స్టేషన్‌కు రావడానికి భయపడే పరిస్థితులు లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సూచించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యుల సమస్యలు తెలుసుకుని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారిని ఎస్పీ, కలెక్టర్‌ శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అచ్చేశ్వర్‌రావ్‌, డీఎస్పీలు వెంకటరమణ, కరుణాకర్‌, రమేశ్‌, సీఐలు, ఎస్సైలు, ఆర్‌ఐలు, పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

**ఫొటో, వీడియోగ్రఫీ పోటీలు**

జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి పోలీస్‌ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ సురేశ్‌కుమార్‌ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఔత్సాహిక ఫొటో, వీడియో గ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫొటో, వీడియోగ్రాఫర్లు పోలీసుల సేవలకు సంబంధించిన ఫొటోలు లేదా రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్‌ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్‌, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసులు అందించిన సేవలు, ఇతర కీర్తి ప్రతిష్టలు పెంచేలా తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్‌ భాషల్లో మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్‌ వీడియోలు రూపొందించాలని తెలిపారు. ప్రతిభ కనబర్చిన మొదటి మూడు ఫొటోలు, వీడియోలకు జిల్లా స్థాయిలో బహుమతులు ప్రదానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఫొటోలు, వీడియోలను ఆన్‌లైన్‌ ద్వారా https@// forms.gle/ FkhBB9 wypwPVPCB లింక్‌లో ఈనెల 23 లోపు పంపించాలని సూచించారు. ఓపెన్‌ హౌస్‌ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల విధులు, త్యాగాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు తదితర విషయాలను ప్రజలకు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. వ్యాసరచన పోటీలను మూడు భాషల్లో నిర్వహిస్తామని తెలిపారు. రక్తదాన శిబిరం, అమరవీరులను స్మరిస్తూ సైకిల్‌ ర్యాలీ, అమరవీరుల కుటుంబాల వద్దకు వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులర్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## అయోడిన్‌ ఉప్పుపై అవగాహన కల్పించాలి

- డీఎంహెచ్‌వో తుకారాం



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

**ఆసిఫాబాద్‌అర్బన్‌:** అయోడిన్‌ ఉప్పు ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో తుకారాం సూచించారు. ప్రపంచ అయోడిన్‌ లోప రుగ్మతల నివారణ దినోత్సవంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అయోడిన్‌ లోపంతో మహిళల్లో గర్భస్రావం, మృత శిశువు జననం, అనువంశిక జనన లోపాలు, తక్కువ బరువు గల పిల్లలు జన్మించడం, మూగతనం, చెవిటితనం లాంటివి వస్తాయని తెలిపారు. వీటిపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో అయోడిన్‌ లోపంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రపంచంలో 30శాతం జనాభా అయోడిన్‌ లోపంతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అయోడిన్‌ ఉన్న ఉప్పును వాడాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్‌ నాయక్‌, ఎన్సీడీపీవో వినోద్‌కుమార్‌, పీవో ధర్మసింగ్‌, సిబ్బంది ఉత్తంరాథోడ్‌, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### గుడుంబా స్థావరాలపై దాడులు


స్వాధీనం చేసుకున్న నాటు సారా

దహెగాం: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కమ్మర్‌పల్లి, కల్వాడ గ్రామాల్లోని గుడుంబా స్థావరాలపై శనివారం ఎక్సైజ్ సీఐ మంగమ్మ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడంతో పాటు 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన జర్పుల సరితపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్‌షాక్‌తో వృద్ధురాలు మృతి


మృతి చెందిన పోశక్క

భీమిని: విద్యుత్‌షాక్‌తో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్నగుడిపేట గ్రామానికి చెందిన గరిగే పోశక్క (65) ఇంటి ముందు ఉన్న పెరట్లో దొండకాయలు తెంపుతుండగా విద్యుత్ వైర్‌కు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని లాండసాంగ్వి గ్రామానికి చెందిన ముత్యం రామన్న(36) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన్నట్లు ఎస్సై ముజాహిద్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. లాండసాంగ్వి గ్రామానికి చెందిన రామన్న మేస్త్రీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గ్రామంలోని ఓ వ్యక్తి ఇంటి స్లాబ్ వేశాడు. ఇదే క్రమంలో స్లాబ్‌పైకి ఎక్కిన రామన్న విద్యుత్ తీగలను గమనించకపోవడంతో విద్యుత్ షాక్ గురయ్యాడు. గమనించిన స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, భార్య రాధ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### చెరువులో పడి మహిళ మృతి

భైంసారూరల్: మండలంలోని కుంసర గ్రామానికి చెందిన ప్రవళిక (30) చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... ప్రవళిక మూడేళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయింది. కుటుంబీకులు ఆసుపత్రుల్లో చూయించినా నయంకాలేదు. గతకొన్ని రోజులుగా ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లి తిరిగి వస్తుండేది. శుక్రవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. శనివారం ఉదయం గ్రామ సమీపంలోని చెరువులో మృతదేహం కనిపించడంతో గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబీకులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అందించారు. మృతురాలికి భర్త ముత్తన్నతో పాటు కుమారుడు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మూడు నియోజకవర్గాలు.. ఆరుగురు మహిళలు

జంగ్ తెలంగాణ

- ఉమ్మడి జిల్లాలో ఆమె ప్రాతినిధ్యం తక్కువే
- ఓటర్లు ఎక్కువ.. పోటీ తక్కువ
- ఏడు నియోజకవర్గాల్లో దక్కని అవకాశం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో ఇప్పటి వరకు ఆరుగురు మహిళలు మాత్రమే ప్రాతినిధ్యం వహించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఆసిఫాబాద్‌లో నియోజకవర్గంలో ముగ్గురు, సిర్పూర్ నియోజకవర్గంలో ఒక్కరు, ఖానాపూర్ నియోజకవర్గంలో ఇద్దరు మహిళలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. మిగిలిన ఏడు నియోజకవర్గాలు ఆదిలాబాద్, బోథ్, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, నిర్మల్, ముధోల్ నుంచి ఒక్క మహిళ కూడా ఎమ్మెల్యేగా గెలుపొందలేదు. – మంచిర్యాలటౌన్/భైంసాటౌన్

### ఆసిఫాబాద్‌లో ముగ్గురు..





పాటి సుభద్ర అమరాజుల శ్రీదేవి కోవ లక్ష్మి

కుమురంభీం జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు నిర్వహించగా ముగ్గురు మహిళలు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలందించారు. జిల్లాలో ఎన్నో ప్రత్యేకతలు, చారిత్రక ఉద్యమాలకు నెలవుగా ఉన్న ఆసిఫాబాద్ నియోజకవర్గం 31 ఏళ్లుగా ఎస్సీ రిజర్వ్‌డ్‌గా సాగినా, పునర్విభజనలో భాగంగా ఎస్టీ రిజర్వ్‌డ్‌గా మారింది. 1999లో బెల్లంపల్లికి చెందిన వైద్యురాలు పాటి సుభద్ర తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాసరి నర్సయ్యపై గెలుపొందారు. 2004లో బెల్లంపల్లికే చెందిన అమరాజుల శ్రీదేవి టీడీపీ నుంచి పోటీచేసి విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ నుంచి కోవ లక్ష్మి పోటీచేసి గెలుపొందారు.

### సిర్పూర్ నుంచి ఒక్కరు..


పాల్వాయి రాజ్యలక్ష్మి



1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కుమురంభీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పాల్వాయి రాజ్యలక్ష్మి మొదటి మహిళా శాసన సభ్యురాలిగా గెలుపొందింది. అప్పటి వరకు ఎన్నికల బరిలో నిలిచిన పాల్వాయి పురుషోత్తంరావు ఎన్నికల నామినేషన్ సమయంలో ఒక్కరోజు ముందు నక్సలైట్ దాడిలో మృతి చెందడంతో అతని భార్య రాజ్యలక్ష్మికి టికెట్ కేటాయించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆమె విజయం సాధించారు.

### ఖానాపూర్ నుంచి ఇద్దరు...




రాథోడ్ సుమన్ భాయి


అజ్మీరా రేఖానాయక్

నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గానికి ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఇద్దరు మహిళలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 2009లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రాథోడ్ సుమన్‌బాయి గెలుపొందారు. ఆ తర్వాత 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ నుంచి అజ్మీరా రేఖానాయక్ రెండుసార్లు విజయం సాధించారు.

# అత్యవసర ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

- 13 శాఖలను గుర్తించిన ఈసీ
- ఎన్నికల విధుల్లోని జర్నలిస్ట్‌లకూ అవకాశం
- శాఖకో నోడల్ అధికారి నియామకం

నిర్మల్ చైన్‌గేట్: తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్ట్‌లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. అయితే ఆరోజు జర్నలిస్ట్‌లు ఎన్నికల వార్తల సేకరణ విధుల్లో ఉండాలి. అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నుంచి పాసులు పొందాలి. జర్నలిస్ట్‌లతో పాటు ఎన్నికలతో సంబంధం లేని 12అత్యవసర సేవల రంగానికి చెందిన ఉద్యోగులు సైతం ఇకపై పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

**గెజిట్ జారీ...**

చాలా మంది అత్యవసర సేవల రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ స్వభావం రీత్యా ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి దూరంగా ఉంటున్నారు. వారు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వీరికి సైతం ఓటు హక్కు కల్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 10న ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 60(సీ) కింద ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశాయి.

**ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం..**

ఇప్పటి వరకు కొంత మందికి మాత్రమే బ్యాలెట్ ఓటు వేసే అవకాశం ఉండేది. వారిలో ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది, సర్వీసు ఓటర్లు (సాయుధ బలగాలు), ప్రవాస ఓటర్లు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేవారు. అయితే ఈసారి ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 40శాతం, ఆపై వైకల్యం కలిగిన దివ్యాంగులు, 80ఏళ్లకు పైబడిన ఓటర్లకు ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనుంది. అలాగే జర్నలిస్టులు, ఎన్నికల విధులతో సంబంధం లేని అత్యవసర సేవల విభాగాల ఉద్యోగులకు సైతం పోస్టల్ సదుపాయం కల్పిస్తోంది.

**ప్రత్యేక నోడల్ అధికారి...**

జర్నలిస్టులు, అత్యవసర విభాగాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. నోడల్ అధికారుల వద్ద ఫారం–12డీ అందుబాటులో ఉంచాలని కోరింది. బ్యాలెట్ ఓటు వేయదలిచిన వారు దానిని నింపి స్థానిక ఎన్నికల అధికారికి సమర్పించాలి. వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. అప్పటి నుంచి 5 రోజుల్లోగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోరుతూ 'ఫారం–12డీ' దరఖాస్తులను స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నవంబర్ 7నాటికి దరఖాస్తులు రిటర్నింగ్ అధికారికి చేరితే వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తారు.

**ఎవరెవరికి బ్యాలెట్ ఓటు వేసే అవకాశం..**

కేంద్ర ఎన్నికల కమిషన్ పలు విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పిస్తోంది. ఎయిర్‌పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్‌శాఖ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ), పౌర సరఫరాల శాఖ, బీఎస్ఎన్ఎల్, పోలింగ్ రోజు వార్తల సేకరణ కోసం ఎన్నికల సంఘం నుంచి పాస్ పొందిన జర్నలిస్ట్‌లు, అగ్నిమాపక శాఖ అధికారులు బ్యాలెట్ ఓటు వేయవచ్చు.

# సొంతింటి పథకం అమలు చేస్తాం


కార్మికులతో మాట్లాడుతున్న శంకర్‌రావు

- ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు

శ్రీరాంపూర్: రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీని గెలిపిస్తే కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయిస్తామని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జే.శంకర్‌రావు అన్నారు. శనివారం ఆర్కే 5 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ పెంపుదల చేస్తామన్నారు. గ్రాట్యూటీపై సీలింగ్‌ను ఎత్తివేయిస్తామన్నారు. ఇన్‌కంట్యాక్స్ వల్ల చాలామంది కార్మికులు వారికి వచ్చిన వేతనాన్ని ట్యాక్స్‌రూపంలో కోల్పోతున్నారన్నారు. ఈ సమస్య కోసం పెర్క్స్‌పై రీయింబర్స్‌మెంట్ చేయిస్తామన్నారు. ప్రమాదవశాత్తు, మరే విధంగానైనా కార్మికులు చనిపోతే రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించేలా ఒప్పందం చేయిస్తామన్నారు. మారుపేర్లతో పనిచేసే వారి పేర్లను క్రమబద్ధీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది యువ కార్మికులు ఐఎన్టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కలవేని శ్యామ్, భీంరావు, గరిగే స్వామి, సమ్మ రాజయ్య నాయకులు తిరుపతి, భీమ్ రవి, జీవన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

### చెన్నూర్‌ను సీపీఐకి కేటాయించవద్దని తీర్మానం


ఏఐటీయూసీ తీర్మాన పత్రం

మందమర్రిరూరల్: కాంగ్రెస్, సీపీఐ పార్టీల పొత్తులో భాగంగా చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గంను సీపీఐకి కేటాయించాలనే అధిష్టానం నిర్ణయానికి వచ్చింది. చెన్నూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెడితే తప్పకుండా గెలుస్తుందని పలువురు ఆశావహులు సీపీఐ, కాంగ్రెస్ పార్టీల రాష్ట్ర నాయకులకు ఫోన్, వినతిపత్రాల ద్వారా విన్నవించుకున్నారు. ఈ విన్నపాలతో అధిష్టానం ఆలోచనలో పడింది. ఇదంతా ఒకెత్తయితే చెన్నూర్‌లో సీపీఐ పోటీలో ఉంటే బీఆర్ఎస్ గెలుపు సులభమవుతుందని, అవకాశం మనమే ఇచ్చిన వారమవుతామనే ఏఐటీయూసీ సీపీఐ అధిష్టానానికి పంపించిన తీర్మాన పత్రం శనివారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో రెండు పార్టీలు మళ్లీ డైలమాలో పడ్డాయి. ఇదిలా ఉండగా కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కాకుండా మరోవ్యక్తి కాంగ్రెస్‌లో చేరుతాడని, అతనికే కాంగ్రెస్ టికెట్ ఇచ్చే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏదిఏమైనా కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా వెలువరించేంత వరకు ఈ సస్పెన్స్‌కు తెరపడేలా లేదని పలువురు చర్చించుకుంటున్నారు.

# నగదు పట్టివేత


పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

సిర్పూర్(టి): మండలంలోని వెంకట్రావ్‌పేట్–పోడ్సా అంతర్రాష్ట్ర రహదారిలో ఉన్న చెక్‌పోస్ట్ వద్ద శనివారం రూ.4.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డీకొండ రమేశ్ తెలిపారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్ర రమేశ్ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మహారాష్ట్ర నుంచి నగదు తరలిస్తూ పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

**రూ.2,51,500 నగదు పట్టివేత**

రెబ్బెన(ఆసిఫాబాద్): మండలంలోని గోలేటి సీహెచ్‌పీ వద్ద జాతీయ రహదారిపై శనివారం చేపట్టిన వాహనాల తనిఖీల్లో రూ.2,51,500 నగదును పట్టుకున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ముగ్గురు వ్యక్తుల వద్ద నుంచి రూ.2,51,500 నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వాహనాల తనిఖీని పరిశీలించేందుకు విచ్చేసిన డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు. వాహనాల తనిఖీ విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ చేపట్టే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పంపించాలని ఆదేశించారు.

# జాతీయస్థాయి పోటీల్లో కాంస్య పతకం


షీల్డ్ అందుకుంటున్న ప్రేందీప్

రెబ్బెన(ఆసిఫాబాద్): ఛత్తీస్‌గఢ్‌లోని బిలాయ్‌లో ఈ నెల 15 నుంచి 20 వరకు జరిగిన 42వ జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మండలంలోని గోలేటికి చెందిన క్రీడాకారుడు ప్రేందీప్ కాంస్య పతకం సాధించినట్లు అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.నారాయణరెడ్డి తెలిపారు. బాలుర విభాగం ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జట్లు హోరాహోరిగా తలపడగా తెలంగాణ జట్టు స్వల్ప తేడాతో ఓడిపోయినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జట్టులో ప్రాతినిధ్యం వహించిన ప్రేందీప్ అద్భుత ఆటతీరును ప్రదర్శించి కాంస్య పతకం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రేందీప్‌ను శనివారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింగం, సహాయ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఏరియా జీఎం రవిప్రసాద్, కరస్పాండెంట్ తిరుపతి, సర్పంచ్ సుమలత, షార్ప్ స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అభినందించారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య


దుర్గం స్వామి(ఫైల్)

వాంకిడి: మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దుర్గం మొండయ్య, గుణబాయి దంపతుల చిన్న కుమారుడు దుర్గం స్వామి (28) వాంకిడి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఇంటికి వచ్చిన తర్వాత తనకు పెళ్లి చేయాలని కుటుంబ సభ్యులతో గొడవకు దిగుతుండేవాడు. శుక్రవారం సైతం గొడవకు దిగడంతో మద్యం మానేస్తేనే పెళ్లి జరుగుతుందని మందలించడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఆసిఫాబాద్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని తండ్రి మొండయ్య ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### వేధింపులతో మహిళ ఆత్మహత్య


సరిత (ఫైల్)

నెన్నెల: భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్యాంపటేల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శ్రావణ్‌పల్లికి చెందిన సరిత (25), జెండావెంకటాపూర్‌కు చెందిన గొడిసెల స్వామి ఆరేళ్ల క్రితం ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. కొంతకాలంవారి దాంపత్య జీవితం సజావుగా సాగింది. ఏడాది క్రితం నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. భార్యను అనుమానించడంతో పాటు వరకట్నం తేవాలని వేధిస్తుండేవాడు. ఇదే క్రమంలో శుక్రవారం ఇద్దరి మధ్య గొడవ జరగగా సరిత ఇంట్లోనే పురుగుల మందు తాగింది. గమనించిన స్వామి వెంటనే ఆటోలో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలి తండ్రి మాలోతు జిత్తు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

చెన్నూర్: మండల కేంద్రంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. చెన్నూర్ మండలం కిష్టంపేటకు చెందిన మేడ అశ్విత్ స్కూటీపై చెన్నూర్‌కు వస్తుండగా చెన్నూర్‌కు చెందిన బండారి శివశంకర్, భీమారం గ్రామానికి చెందిన చల్లా సాయికుమార్ ఆర్1–5 బైక్‌పై వెళ్తుండగా విద్యుత్ సబ్ స్టేషన్, పద్మనగర్ మధ్య గల మంచిర్యాల–చెన్నూర్ జాతీయ రహదారిపై రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ముందుగా చెన్నూర్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మంచిర్యాలకు రెఫర్ చేశారు. ఘటనలో మరో యువకుడికి స్వల్ప గాయాలు కావడంతో చెన్నూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటన స్థలాన్ని ఎస్సై ప్రసాద్ పరిశీలించారు. ఇరువురి వద్ద నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

**కాగజ్‌నగర్ మండలంలో...**

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని సీతానగర్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈజీగాం బ్రాంచి పోస్టుమాస్టర్ శేఖర్ పెంచికల్‌పేట నుంచి కాగజ్‌నగర్ వైపు బైక్‌పై వెళ్తుండగా గువ్వలగూడ గ్రామానికి చెందిన కట్టకోల యోగి, రాజు కాగజ్‌నగర్ నుంచి గువ్వలగూడ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. సీతానగర్ వద్దకు రాగానే వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

### కాంగ్రెస్ కార్యకర్తపై జెడ్పీటీసీ సోదరుడి దాడి


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నవీన్

కాసిపేట: మండలంలోని పెద్దనపల్లి నాయకపుగూడకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త చెండె నవీన్‌పై బీఆర్ఎస్ జెడ్పీటీసీ చెంద్రయ్య సోదరుడు పల్లె పెద్దులు, సోమని గణేశ్ దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. బాధితుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పెద్దనపల్లి శివారులో శుక్రవారం రాత్రి మద్యం సేవిస్తున్న పెద్దులు, గణేశ్ అటుగా వెళ్తున్న నవీన్‌ను అడ్డుకుని బీర్ సీసాతో దాడికి యత్నించారు. అక్కడే ఉన్న పల్లె రమేశ్, రమేశ్ నిలువరించే ప్రయత్నం చేయగా వారిపై సైతం దాడి చేశారు. నవీన్‌కు తీవ్రగాయాలు కావడంతో ముందుగా బెల్లంపల్లి ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై రవీందర్ తెలిపారు.

### 'ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు కల్పించాలి'


వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్‌రావు

రెబ్బెన(ఆసిఫాబాద్): బెల్లంపల్లి రీజియన్‌లో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు ఖాళీలతో సంబంధం లేకుండా ప్రమోషన్లు కల్పించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. శనివారం గోలేటి లోని జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ నరేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమధ్యకాలంలో ఈపీ ఆపరేటర్లకు డీ గ్రేడ్ నుంచి సీ గ్రేడ్ కోసం నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఖాళీలతో సంబంధం లేకుండా ప్రమోషన్లు, 2021 సెప్టెంబర్ నుంచి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈపీ ఆపరేటర్లు కుర్ర రమేశ్, ఐలి రాములు, బండి రమేశ్, వామన్‌కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### పేకాటరాయుళ్ల అరెస్టు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని పెద్దపేంట శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు పేకాట స్థావరం దాడిచేసి వారి వద్ద నుంచి రూ.5,900 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# 'అందమైన' లక్ష్యం వైపు..



కలలు అందరూ కంటారు.. కానీ ఆ కలల్ని నిజం చేసుకోవడంలో అమితమైన సంతృప్తి ఉంటుంది. ఇతరులు వేసినబాటలో మనం నడువకుండా మనకంటూ ప్రత్యేకతను కన బర్చుకుంటూ అవరోధాలను అధిగమిస్తూ ముందుకు వెళ్తే కలిగే ఆనందం వేరేగా ఉం టుంది. ఆ దిశలోనే ప్రయాణిస్తూ తనను తాను వెతుక్కుంటూ ముందుకు వెళ్లిన యువతే నిషిత తిరునగరి. తళుకుల అం దాల ప్రపంచంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచుకుంది. అందమైన లక్ష్యంవైపు దూసుకుపోతోంది.

- మిస్ క్వీన్ ఆఫ్ ది వరల్డ్ ఇండియా -2023గా నిర్మల్ యువతి
- ఫ్యాషన్ రంగంపై అమితాసక్తితోనే అరుదైన ఘనత
- గతంలోనూ ఎన్నో టైటిల్స్ సొంతం..

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని ఈద్గాం కాలనీకి చెందిన తిరునగరి సరళ-మనోహరస్వామి దంప తుల కుమార్తె తిరునగరి నిషిత ఫ్యాషన్ రంగంపై మక్కువతో ఎదుగుతూ రెండు రోజులక్రితం మరో అరుదైన ఘనతను సాధించింది. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన 'మిస్‌క్వీన్ ఆఫ్ వరల్డ్ ఇండియా -2023' పోటీల్లో రన్నరప్‌గా ప్రతిభను చాటింది. స్వల్ప తేడాతో విన్నర్ స్థానం చేజారినా రన్నరప్‌గా నిలవడంపై బంధుమిత్రులు, స్థానికులు, జిల్లా వాసులు అభినందిస్తున్నారు. అమ్మ సరళ గృహిణి కాగా, నాన్న విద్యుత్‌శాఖలో సీనియర్ లైన్ ఇన్‌స్పె క్టర్‌గా పనిచేస్తున్నారు.



అమ్మానాన్నలతో నిషిత

### సాధించిన ఘనతలు..

- గతేడాది ముంబైలో నిర్వహించిన క్వీన్ ఆఫ్ వరల్డ్-2022 పోటీల్లో 'మిస్ ఫొటో జెనిక్ క్వీన్' టైటిల్ సొంతం చేసుకుంది.
- అదే సంవత్సరం జూలైలో 'మిస్ ఇం డియా యూనైటెడ్ కాంటినెంట్స్-2022' నందు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించింది.
- జాతీయస్థాయిలో 'మిస్ యాక్టీవ్' గా ఎంపికైంది. 'మిస్ సోషల్ క్వీన్' గానూ టైటిల్ సొంతం చేసుకుంది.

### ఫ్యాషన్ రంగంపై మక్కువతో..

బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన నిషిత ఫ్యాషన్ రంగంపై అమితమైన ఇష్టంతో, భవిష్య త్తుపై తనకున్న నమ్మకంతోనే ధైర్యంగా ఈ రంగం లో అడుగుపెట్టింది. తల్లిదండ్రులూ ప్రోత్సహిం చారు. ఆమె 18 రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది యువతులు ,మహిళలకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ కోర్సును నేర్పిస్తుండడం గమనార్హం. కరాటే బ్లాక్‌బెల్ట్ కూడా పొంది ఉన్నారు. నిషితకు పాఠశాల స్థాయి నుంచే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలం టే ఆసక్తి. డిగ్రీ తర్వాత ఉద్యోగంలో చేరినా, సృ జనకు ఏమాత్రం ఆస్కారం లేని ఆ కొలువు తనకు సంతృప్తి నివ్వలేదు. తనకిష్టమైన మోడలింగ్ రం గంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని నిరంతరం పరితపించింది. అందుకే మోడలింగ్ రంగాన్ని కెరీర్ గా ఎంచుకుంది. కుటుంబసభ్యులు సైతం ప్రోత్స హించారు.

### అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే...

ఫ్యాషన్ రంగంలో నిలదొక్కుకోవడం, మోడ లింగ్ రంగాన్ని కెరీర్‌గా ఎంచుకోవడం కాస్త సాహసంతో కూడుకున్నదే. అయినా అమ్మా నాన్నలు, సోదరుడు, కుటుంబసభ్యుల ప్రోత్సాహంతోనే ఈ రంగంలో ముందుకువెళ్తు న్నాను. రానున్న రోజుల్లో మిస్ వరల్డ్ టైటి ల్‌ను భారత్‌కు అందించాలన్నదే నా లక్ష్యం.

– తిరునగరి నిషిత, నిర్మల్

### అంచెలంచెలుగా ఎదుగుతూ...

అందమైన లక్ష్యం కోసం ముంబై చేరిన నిషిత అక్కడ కోకోబెరి సంస్థలో మోడలింగ్, సెల్ఫ్ డిఫెన్స్, ఫ్యాషన్ టెక్నాలజీలో శిక్షణ పొందింది. రష్యాకు చెందిన అంతర్జాతీయ మోడల్ అలీసియా రౌత్ వద్ద ఫ్యాషన్ మెలకువలు నేర్చుకుంది. ఆ నైపు ణ్యంతోనే అందాల పోటీలు ఎక్కడ జరిగినా వాటి ల్లో పాల్గొంటూ ప్రతిభను కనబర్చుతోంది.

### సామాజిక సేవలోనూ తనదైన పాత్ర..

నిషిత సామాజిక సేవలోనూ తనదైన శైలిలో విభిన్న పాత్ర పోషిస్తోంది. ప్రాజెక్టు స్ఫూర్తి పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను కూడా ఏర్పాటు చేసింది. దీని ద్వారా మహిళలు, యువతుల్లో ఆత్మరక్షణ నైపుణ్యా లను పెంపొందించేందుకు తనవంతు కృషి చేస్తోం ది. ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ ఇస్తోంది.

# ఎస్సీ వర్గీకరణపై వైఖరి స్పష్టం చేయాలి

- నవంబర్‌లో విశ్వరూప మహాసభ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

మంచిర్యాలక్రైం: నవంబర్ 30న జరిగే ఎన్నికలకు ముందే ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరి స్పష్టం చేయాలని, పార్లమెంటు శీతాకాలపు సమావేశాల్లో తేల్చాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాం డ్ చేశారు. శనివారం మంచిర్యాలలో ఆయన విలేక రులతో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బిల్లులు అన్నింటికీ ఆమోదం లభించిందని, శీతాకాలం సమావేశాల్లో ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాం డ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. ఎస్సీ వర్గీకర ణకు మద్దతుగా గళం విప్పే వారికే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. నవంబర్ మొదటి వారం లో హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాస భను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణపై తేల్చనిపక్షంలో మాదిగల విశ్వరూప మహాసభలో తమ బలం చూపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్, పట్టణ ఇన్‌చార్జి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గొడిశల దశరథం, మల్లేష్, శంకర్, సుగు ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగనీళ్ల మహాజాతర

అడెల్లి మహాపోచమ్మ అమ్మవారు



- బందోబస్తు నడుమ గోదావరికి అమ్మవారి ఆభరణాలు
- నేడు అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ఆభరణాల అలంకరణ, జాతర
- వేలాదిగా తరలిరానున్న భక్తులు



అడెల్లి ఆలయం నుంచి అమ్మవారి ఆభరణాలను పవిత్రగోదావరి నదికి తరలిస్తున్న భక్తులు

సారంగపూర్: భక్తుల ఇలవేల్పు అయిన శ్రీఅడెల్లి మహాపోచమ్మ గంగనీళ్ల జాతర శనివారం ప్రారంభ మైంది. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ఈవో రవికిష న్‌గౌడ్, ఆలయ సిబ్బంది అడెల్లి, సారంగాపూర్, కౌట్ల(బి), జామ్, ధని, మలక్ చించోలి, బీరవెల్లి, వంజర్, ప్యారమూర్ తదితర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆభరణా లు మూటకట్టారు. అనంతరం ఆలయం చుట్టూ ఐ దుసార్లు ప్రదక్షిణలు చేసి అమ్మవారి ఆభరణాలకు, మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేసి ఆనవాయితీ ప్రకారం అడెల్లి, కౌట్ల(బి) గ్రామాలకు చెందిన సేవ దారులు అమ్మవారి నగలను ఎత్తుకుని కాలినడకన దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామంలోని గోదావరి నదికి పయనమయ్యారు. వీరిని అనుస రిస్తూ భక్తులు గోదావరికి బయలుదేరారు.

### గ్రామగ్రామానా హారతులతో స్వాగతం..

అమ్మవారి నగలు ఆయా గ్రామాల గుండా ఊరేగిం పుగా వెళ్తుండడంతో ఆయా గ్రామాలకు చెందిన మ హిళలు, భక్తులు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి నగల వెంట పోలీసులు, ఆలయ సిబ్బంది గోదావరి నదికి తరలివెళ్లారు. అమ్మవారి ఆభరణాల రక్షణకు నిర్మల్‌రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సారంగాపూర్ ఎస్సై కృష్ణసా గర్‌రెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తిరిగి మళ్లీ ఆదివారం ఉదయం సూర్యోదయానికి ముందే నగలశుద్ధి, పవిత్ర గోదావరి నదిలోని నీటి తో జలాభిషేకం అనంతరం ఇవే గ్రామాల మీదుగా సాయంత్రానికి ఆలయానికి నగలు, గంగాజలాలు చేరుకోవడంతో జాతర ముగియనుంది.

### గడముంతల్లో గంగజలాలు ....

అమ్మవారి ఆభరణాల వెంట గోదావరి నదికి బయ ల్దేరి వెళ్లిన భక్తులంతా తమ వెంటతీసుకెళ్లిన గడ ముంతల్లో గంగానది జలాలను వెంటతీసుకుని వస్తారు. ఆ నీటితో ఇళ్లలో, పంటపొలాల్లో చల్లుకుం టారు. ఇలా చల్లడంతో పాడిపంటలు, పిల్లాపాప లు చల్లగా ఉంటారని భక్తుల విశ్వాసం. అలాగే ఆయా గ్రామాల్లో అమ్మవారికి భక్తులు సమర్పించే బంగారం (పసుపు)ను భక్తులు తమవెంట తీసు కుని వచ్చి ఇళ్లలో పూజలు నిర్వహిస్తారు. ఆదివారం జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఇబ్బం దులు కలుగకుండా ఆలయ ఇన్‌చార్జి ఈవో, దేవాదాయశాఖ నిర్మల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవికిషన్ గౌడ్, స్థానిక సర్పంచ్ సుచరిత, సారంగాపూర్ సర్పంచ్ సుజాత, ఎస్సై కృష్ణసాగర్ రెడ్డిల నేతృ త్వంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి జాతర ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



గంగనీళ్ల జాతరలో పాల్గొన్న వివిధ గ్రామాల భక్తులు

# మహిళల కోసం 16 పోలింగ్ కేంద్రాలు

- యువత, దివ్యాంగులకు స్పెషల్ సెంటర్లు
- మోడల్ పోలింగ్ కేంద్రాలు
- మోడల్ పోలింగ్ స్టేషన్లు 20



పెద్దపల్లిరూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రా లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఎన్నికల సం ఘం నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళలు, యువత, దివ్యాంగుల కోసం ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలతోపాటు మోడల్ పోలింగ్ సెంట్లు ఏర్పాటు చేసి పోలింగ్ శాతం పెం చేందుకు యత్నిస్తోంది. మహిళలు, యువత, దివ్యాంగులు అత్యధికంగా ఉన్నపోలింగ్ కేంద్రా లను గుర్తించి ప్రత్యేకంగా ముస్తాబు చేయను న్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కూడా నియమించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారు లు తెలిపారు. గతఎన్నికల్లో తక్కువశాతం పోలింగ్ నమోదైన కేంద్రాలను గుర్తించి మోడల్ కేంద్రా లుగా తీర్చిదిద్దేందుకు కసరత్తు చేస్తున్నారు.

### జిల్లాలో 837 పోలింగ్ కేంద్రాలు..

- జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,94,612 మంది ఓటర్లుండగా 837 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.
- ఇందులో పెద్దపల్లి సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తుండగా, మంథ నిలో 288, రామగుండంలో 259 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

### మహిళల కోసం..

- జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక పోలింగ్ స్టేష న్లను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు, మంథని, రామగుండం ని యో జకవర్గాల్లో ఐదేసి చొప్పున మహిళ కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఈ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బంది సహా అధికారులు కూడా మహిళలే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

### దివ్యాంగులకోసం ప్రత్యేకం..

- దివ్యాంగ ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యే కంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి అవసరమైన ప్రత్యేక వసతులన్నీ ఇందులో కల్పించేలా చర్య లు తీసుకోనున్నారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేక వసతులతో తీర్చిదిద్దనున్నారు.

### ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఇలా..

| అసెంబ్లీ | మోడల్ | మహిళలు | యువత | దివ్యాంగులు |
| --- | --- | --- | --- | --- |
| పెద్దపల్లి | 06 | 06 | 01 | 01 |
| రామగుండం | 05 | 05 | 01 | 01 |
| మంథని | 09 | 05 | 01 | 01 |

### యువ ఓటర్ల కోసం..

- యువఓటర్లను ఆకర్షించేలా పోలింగ్ కేంద్రా లను సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గాన్ని ఎంపిక చేసి ముస్తాబు చేయనున్నారు.

# డీకేఐసీలో సమస్తం.. నిక్షిప్తం

- జిల్లా సమాచారం, పథకాలు, ప్రభుత్వ శాఖల వివరాలు అందుబాటులో..
- అభివృద్ధి పనులకు ఇవే ఆధారం
- కరీంనగర్ కలెక్టరేట్‌లో జ్ఞాన ఆవిష్కరణ కేంద్రం ఏర్పాటు





కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డీకేఐసీ



వివరాలు పొందుపరుస్తున్న అధికారులు

కరీంనగర్ అర్బన్: ప్రతీ సమాచారం సాంకేతిక మేళ వింపుగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధునిక పరిజ్ఞానం వేళ్లానుకున్న తరుణంలో సమస్త సమాచారాన్ని నిక్షిప్తం చేస్తోంది. భౌగోళిక పరిస్థితులు, వనరులు, అభివృద్ధి పనుల ప్రగతి, పథకాలు, వివిధ శాఖల సమాచారం, గ్రామాలకు సంబంధించిన భూముల వివరాలు.. ఇలా ఏవైనా అందుబాటులోకి రానున్నాయి. జిల్లాల విభజనతో అధికారులను ప్రజల వద్దకు తీసుకువచ్చిన సర్కారు జిల్లా జ్ఞాన ఆవిష్కరణ కేంద్రాలకు(డీకే ఐసీలు) శ్రీకారం చుట్టింది. ఏ సమాచారమైనా తక్ష ణమే తెలుసుకునేందుకు ఆధునిక సాంకేతికతను జోడిస్తోంది. తద్వారా ఏయే ప్రాంతాలు అభివృ ద్ధిలో వెనుకంజలో ఉన్నాయో తెలుసుకొని, వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టేలా ప్రణాళిక రూపొందించనుం ది. ఇప్పటికే కరీంనగర్ కలెక్టరేట్‌లో జిల్లా జ్ఞాన ఆవిష్కరణ కేంద్రం ఏర్పాటు చేశారు.

### సమస్యలు గుర్తిస్తూ.. పరిష్కార మార్గాలు

అన్ని రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వనరుల సద్వినియో గానికి సాంకేతికతను జోడిస్తోంది. డీకేఐసీలో జిల్లా సమగ్ర సమాచారాన్ని పొందుపరిచే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గతంలో సేకరిం చిన సమగ్ర కుటుంబ సర్వే(ఎస్‌కేఎస్) వివరాలను నిక్షిప్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, అందులోని సాధకబాధకాలతోపాటు జిల్లాలో ఉన్న సమస్యలను గుర్తిస్తూ.. పరిష్కార మార్గాలు సూచిస్తున్నారు. సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందిస్తున్నారు. ముఖ్యంగా వాతావరణ మార్పులపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి, విపత్తుల గురించి ప్రజలను ముందే హెచ్చ రిస్తున్నారు.

### మూడు విభాగాల అనుసంధానం

జిల్లా జ్ఞాన ఆవిష్కరణ కేంద్రం మూడు విభాగాల అనుసంధానంతో విధులు నిర్వహిస్తోంది. ఒకటి తెలంగాణ స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెం టర్ (ట్రాక్), రెండోది తెలంగాణ స్టేట్ డెవలప్‌మెం ట్ అండ్ ప్లానింగ్ కమిటీ(టీఎస్‌డీపీసీ), మూడోది నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్(ఎన్ఐసీ). వీటితో ఈ సమగ్ర నివేదికలను తయారుచేసి, జిల్లా, రాష్ట్ర అధికార యంత్రాంగానికి అనుసంధానంగా ఉం టూ తాజా నివేదికలు అందిస్తోంది. ప్రణాళిక శాఖ నేతృత్వంలో కొనసాగుతుండగా నోడల్ అధికారిగా సీపీవో కొమురయ్య, ముగ్గురు అధికారులు పని చేస్తున్నారు. రీజినల్ సైంటిఫిక్ ఆఫీసర్(ఆర్ ఎస్‌వో), రీజినల్ కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్(ఆర్ సీవో), ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్లు ప్రధాన పాత్ర పోషిం చనున్నారు. వీరికి సహకారంగా యూనిసెఫ్ కన్స ల్టెంట్లు, ఇతర సంస్థలు ఉండనున్నాయి.

### అనేక ప్రయోజనాలు

డీఏఐసీతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గ్రామా ల్లో పాఠశాల భవనాలు, రోడ్లు, నీటి ట్యాంకులు, చేతిపంపులు, వివిధ ప్రభుత్వ ఆస్తులు, అభివృద్ధి పనులు, సహజ వనరుల వివరాలను సేకరించారు. మండలాలతోపాటు మున్సిపాలిటీల్లోనూ ఈ ప్రక్రియ చేపట్టారు. దీనివల్ల సమీప భవిష్యత్‌లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో అక్రమాలకు అడ్డుక ట్ట వేయడంతోపాటు వాస్తవాలు తెలుసుకునే వీలుంది.

### విపణిలో విరులు..

పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం నిర్వహించుకుంటున్నారు. బతుకమ్మ కు ఉపయోగపడే తంగేడు, గునుగు, పట్టుకుచ్చు లు, బంతిపూలను శనివారం మధ్యాహ్నం నుం చి స్థానిక మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. పల్లెల నుంచి కూడా జనంపూల కోసం సిరిసిల్లకు రావడం కనిపించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్నసిరిసిల్ల/సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి











### చైన్ లాగడంతో ఆగిన దానాపూర్ రైలు



ఓదెల(పెద్దపల్లి): ఓ ప్రయాణికులు అకస్మాత్తు గా చైన్‌లాగడంతో దానాపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచిపోయింది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి – గొల్లపల్లి రైల్వేగేట్ వద్ద శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. సికింద్రాబాద్ నుంచి దానాపూర్( కాశీ) వెళ్లే సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ శనివారం మధ్యాహ్న సమయంలో కాజీపేట – బల్లార్షా మధ్యలోని పొత్కపల్లి-గొల్లపల్లి గేట్‌వద్దకు రాగానే ఓ ప్రయాణికులు అకస్మాత్తుగా చైన్ లాగాడు. దీంతో రైలు ఒక్కసారిగా ఆగిపో యింది. ఏం జరిగిందో తెలియ ప్రయాణికు లు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సుమారు పావుగంటపాటు రైలు ఆగటంతో ఏం జరుగు తుందోనని భయాందోళనకు గురయ్యారు. ఆ తర్వాత తేరుకున్న లోకో పైలెట్లు.. బ్రేక్‌లకు సంబంధించిన గ్యాస్‌పైపులు సరిచేయడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణతోనే భవిష్యత్



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

- ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ

గోదావరిఖనిటౌన్: ఎస్సీల వర్గీకరణకు చట్టబాద్ధత లభిస్తేనే మాదిగజాతి భవిష్యత్ బాగుంటుందని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అన్నా రు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయకాల నీలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అగ్రవర్ణాల పార్టీ జెండాలు మోయడం ద్వారా దళితులకు ఒరిగేదే మీలేదన్నారు. వర్గీకరణ సాధించేంత వరకూ మాదిగలు పార్టీలకతీతంగా పోరాడాలని కోరారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, లేనిపక్షంలో తెలంగాణలో బీజేపీని అడ్రస్ లేకుండా చేస్తామని ఆయన హెచ్చ రించారు. మరో 20 రోజుల్లో హైదరాబాద్‌లో జరగ బోయే మాదిగల విశ్వరూపసభ భవిష్యత్‌ను మారు స్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవికుమార్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కలువల శరత్, మంథని సామ్యూల్, బచ్చల రజనీ కాంత్, ములుకల శ్రావణ్, కాసిపేట రాజయ్య, మంథని చందు, బాబు, ఈదునూరి కొమురయ్య, మడిపల్లి దశరథం, అంబాల రాజేందర్, తూర్పాటి సమ్మయ్య, గంధం రాములు పాల్గొన్నారు.